క్లుప్తంగా

కొనసాగుతున్న పునశ్చరణ తరగతులు



నిజామాబాద్ సిటీ: మాధవనగర్ సాయిబాబా ఆలయంలో దూపా, దీపా నైవేద్యం ఉమ్మడి జిల్లా అర్చకులకు ఆలయాల్లో ఆచరించే పూజ విధానాలపై నిర్వహిస్తున్న పునశ్చరణ తరగతులు సోమవారం రెండోరోజు కొనసాగింది. వీరశైవ ఆగమం, శైవ ఆగమం అర్చకులకు తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకురాలు బి. కమల, కార్యనిర్వాహణాధికారులు రాం రవీందర్ గుప్తా, పి. ప్రభు రాంచంద్రం, వోగేటి శ్రీధర్, అర్చకులు జయరాజ్ జోషి, మల్లిఖార్జున స్వామి, డిప్యూటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నిఖత్‌కు ఎమ్మెల్సీ కవిత అభినందన

నిజామాబాద్‌నాగారం: బాక్సింగ్‌లో క్యాంస పతకం సాధించిన తెలంగాణకు చెందిన నిఖత్‌జరీన్‌కు ఎమ్మెల్సీ కవిత ట్విటర్ ద్వారా సోమవారం అభినందనలు తెలిపారు. నిఖత్ ఆసియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో పోరాడి క్యాంసపతకాన్ని సాధించింది. అలాగే ఒలంపిక్‌కు అర్హత సాధించడంపై రాష్ట్రం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు.

పీఎం మోదీ సభకు తరలిరావాలి

సుభాష్‌నగర్: నగరంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో మంగళవారం జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఇందూరు జన గర్జన' సభకు తరలిరావాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్ కోరారు. ఈమేరకు సోమవారం ఆయన నగరంలో బీసీ కులాల వృత్తులు, విశ్వబ్రాహ్మణులు, తదితర సంఘాల ప్రతినిధులను కలిసి ఆహ్వానపత్రాలు అందజేశారు. అలాగే పూసలగల్లి క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులతోపాటు వాకర్స్, చాయ్ హోటల్ నిర్వాహకులను కలిసి నగర మాజీ అధ్యక్షుడు యెండల సుధాకర్ ప్రచారం నిర్వహించారు. నాయకులు గజం ఎల్లప్ప, నాగరాజు, రవికుమార్, సుందర్ సింగ్ రాథోడ్, మారుతి, గిరిబాబు, శ్రీనివాస్, రాము పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి సన్మానం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలో సోమవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు పంచాయతీ సిబ్బందిని బీజేపీ నాయకులు సన్మానించారు. అంతకుముందు వారి కాళ్లు కడిగి శుభ్రం చేశారు. అలాగే మహాత్మాగాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. మండల అధ్యక్షుడు ద్యాప రవికుమార్ వార్డుసభ్యులు, నాయకులు నవీన్‌రెడ్డి, సర్పంచ్ సిద్ధార్థ, వీడీసీ అధ్యక్షుడు నవీన్, ఉప సర్పంచ్ జగదీష్, సాయిరాం ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

నిజామాబాద్‌అర్బన్: కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ డిమాండ్ చేశారు. నగరంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్‌లో జరిగే ఇందూర్ జనగర్జన సభలో మోదీ వర్గీకరణ గురించి మాట్లాడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నాయకురాలు పెద్దోళ్ల యమున, నాగం రాజేష్, రోడ్డ ప్రవీణ్, ఆకారం రమేష్, మందర్ల మారుతి, సుధ, భూరే శంకర్ పాల్గొన్నారు.

నిజామాబాద్‌నాగారం: కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణికుంట నాంపల్లి తెలిపారు. సోమవారం నగరంలోని వినాయక్‌నగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాయకులు సల్లూరి శ్రీనివాస్, మోహన్, మోతే భూమన్న, చిన్న సాయిలు, తెడ్డు సాయిలు, గంగమని, కిరణ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ, సైనిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాకు జవహర్ నవోదయ, రాష్ట్రంలో సైనిక్ పాఠశాలను ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ డిమాండ్ చేశారు. నగరంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న పీఎం మోదీ, రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు గణేష్, తిరుమలేష్, మహేష్ రాజేష్, ప్రసాద్, హరికృష్ణ పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ అందించాలి

ఇందల్వాయి: సిర్నాపల్లి సబ్‌స్టేషన్ నుంచి గ్రామానికి నిరంతరాయంగా సింగిల్ ఫేస్ కరెంట్ సరఫరా చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు ట్రాన్స్‌కో సిబ్బందిని నిలదీశారు. నెల రోజులుగా సమస్యను విన్నవిస్తున్నా ఏఈ పట్టించుకోవడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. సర్పంచ్ విజయ్, ఉప సర్పంచ్ నవీన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

గాంధీజీ, శాస్త్రీలకు ఘన నివాళి



నగరంలో లాల్‌బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు, మేయర్



నగరంలో జెడ్పీ కార్యాలయంలో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలువేసి, నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు, సభ్యులు

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సోమవారంస్వాతంత్ర్య సమరయోధుడు, భారత జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రిల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వారి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం వారు చేసిన పోరాటాన్ని వక్తలు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ, శాస్త్రీలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. భారత దేశానికి వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



ముల్లంగి(బి) గ్రామంలో..



పెద్దవాల్గోట్ గ్రామంలో..



ధర్పల్లి మండల కేంద్రంలో..



పకడల్ గ్రామంలో..



నగరంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..



డిచ్‌పల్లి గ్రామంలో..

జాతిపితకు వినతుల వెల్లువ



ధర్పల్లిలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న ఆశా కార్యకర్తలు



ఈ - పంచాయతీ ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో..



టీయూడబ్ల్యూజే- ఐజేయూ ఆధ్వర్యంలో..

ధర్పల్లి: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం ఆశ కార్యకర్తలు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గాంధీ విగ్రహానికి అందించారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు కోరారు.

ఎండీఎం కార్మికుల ఆధ్వర్యంలో..

ఖలీల్‌వాడి: నగరంలోని గాంధీజీ విగ్రహానికి సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం (ఎండీఎం) కార్మికులు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు కనీస వేతనం రూ.20 వేలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌నాగారం: దేశంలో జర్నలిజం రక్షణకు, జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని టీయూడబ్ల్యూజే-ఐజేయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

ఈ–పంచాయతీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో..

సుభాష్‌నగర్: తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లాలో ప్రాజెక్ట్ మేనేజర్లు, ఈ–పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు చేపట్టిన సమ్మె సోమవారం నాలుగో రోజుకు చేరింది. ఈసందర్భంగా వారు గాంధీ, శాస్త్రి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి, వినతిపత్రాలు సమర్పించి, నిరసన తెలియజేశారు.

అడవిలో చెట్ల నరికివేత!



సిరికొండ: మండలంలోని న్యావనంది గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో భూమిని సాగు చేసుకోవడం కోసం చెట్లను నరికి వేశారని సర్పంచ్ కన్క శ్రీనివాస్ తెలిపారు. సుమారు యాభై ఎకరాల్లో పంటలు పండించడానికి చెట్లను నరికివేసి చదును చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. అటవీ అధికారుల నిర్లక్ష్యం వల్లనే అక్రమార్కులు అడవులను నరికి వేస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. నరికేసిన చెట్లను వారు పరిశీలించారు. నరికేసిన చెట్లని ఇప్పటివి కావని అటవీ అధికారులు చెప్పడం గమనార్హం. స్థానిక అటవీ సిబ్బందిపై సిరికొండ ఎఫ్‌ఆర్వో ఎంవీ నాయక్‌కు సర్పంచ్, గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

ధర్పల్లి: గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 5న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దాసు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమానికి ప్రతి కార్మికుడు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. నాయకులు బాలయ్య, పద్మ, గంగన్న, నిమ్మల భూమేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

చెరుకు రైతులకు అండగా ఉంటాం



ఫ్యాక్టరీ నూతన సిబ్బందికి నియామక పత్రాలు అందజేస్తున్న నాయకులు

నిజామాబాద్ రూరల్: చెరుకు రైతులకు అండగా ఉంటామని, చక్కెర కర్మాగారాన్ని మళ్లీ ప్రారంభిస్తామని సారంగాపూర్ చక్కెర కర్మాగార పరిరక్షణ కమిటీ చైర్మన్ కొండెల సాయిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాంధీజీ, లాల్ బహదూర్‌శాస్త్రిల జయంతులను పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి, నివాళ్ళుఅర్పించారు. అనంతరం చక్కర కర్మగారంలో నూతనంగా ఉద్యోగులకు నియామకపత్రాలు అందజేశారు. చక్కర కర్మాగార మేనేజింగ్ డైరెక్టర్‌గా రవీంధర్ బాబు, అగ్రికల్చర్ ఆఫీసర్‌గా సురేంధర్, చీఫ్ ఇంజనీర్‌గా భూమేశ్వర్, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్‌గా అనిల్ కులకర్ణి, పౌర సంబంధాల అధికారిగా సాయినాథ్ రెడ్డిని నియమించినట్లు చక్కెర కర్మాగార పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు సాయిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు చేపడితే చక్కెర కర్మాగారాన్ని ప్రారంభిస్తామని అన్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు అండగా ఉండాలని కోరారు. కమిటీ డైరెక్టర్లు, పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

వినాయకుడికి ప్రత్యేక పూజలు



గణపతి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నిజామాబాద్ సిటీ: నగరంలోని వినాయక ఆలయాల్లో సోమవారం సంకష్టహర చతుర్థి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అలాగే నగర శివారులోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయానికి సోమవారం శృంగేరి శివగంగ పీఠాధిపతి పురుషోత్తమ భారతి స్వామి విచ్చేశారు. ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజలు నిర్వహించారు. నేడు ఆలయంలో మహాగణపతికి స్వామివారు ప్రత్యేక అభిషేకం చేయనున్నారు. ఆలయ వ్యవస్థాపకుడు అరుణ్ శర్మ, ఆలయ అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చిరుత పులి సంచారం

ధర్పల్లి: మండల శివారులోని మద్దూల్ అటవీప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో చిరుత పులి, పిల్లలతో సంచరిస్తున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు చిరుత పులి పాదముద్రల జాడలను అన్వేషిస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులు జాగ్రత్త వహించాలని, రహదారి వెంబడి వెళ్లే వాహనదారులు రోడ్డుకు ఇరువైపులా గమనిస్తూ నెమ్మదిగా వెళ్లాలని ఫారెస్ట్ అధికారులు సూచించారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయం

- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం



తిర్మన్‌పల్లిలో కేజీబీవీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ఇందల్వాయి: రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. ఇందల్వాయి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఆయన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు ప్రజలు నమ్మి మోసపోవద్దని అన్నారు. అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌కు మద్దతుగా ఉండాలని సూచించారు. దళితబంధు విషయమై సిర్నాపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకునేందుకు పెద్ద సంఖ్యలో దళితులు రోడ్డెక్కారు. పోలీసులు వారిని అదుపులో ఉంచారు. డీసీఎంఎస్ చైర్మన్ సంబరి మోహన్, జెడ్పీటీసీ సుమనరెడ్డి, ఎంపీపీ రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, పీఏసీఎస్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మద్దతుగా తీర్మానం

డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు వచ్చే ఎన్నికల్లో మద్దతు తెలుపుతున్నట్లు మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన శాలివాహన కుమ్మరి సంఘం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈమేరకు సోమవారం ఎమ్మెల్యేను కలిసి, తీర్మానప్రతిని అందజేశారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పోతుగంటి గంగాధర్, పెద్ద భూమన్న, సర్పంచ్ పాపాయి తిరుపతి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు సోమవారం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ రమేష్, సొసైటీ వైస్ చైర్మన్ అబ్బాస్, ఉప సర్పంచ్ సుమన్, రవి, నర్సయ్య, జగన్, సంతోష్ పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు



విజేత జట్లకు బహుమతులు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు రాజేశ్వర్‌రెడ్డి

ఆర్మూర్: ఆర్మూర్ పట్టణంలోని ఆల్‌ఫోర్స్ నరేంద్ర హైస్కూల్‌లో కొనసాగుతున్న రాష్ట్రస్థాయి 42వ సబ్–జూనియర్ బాల్ బాడ్మింటర్ బాల బాలికల క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా బాల్ బాడ్మింటర్ సంఘం అధ్యక్షుడు మానస గణేశ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకుడు ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని అన్నారు. అనంతరం బాలుర విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జట్లు, బాలికల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన ఖమ్మం, నిజామాబాద్, మెదక్ జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మున్ను, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, టీఎస్‌పీఈటీఏ జిల్లా కోశాధికారి రాజేందర్, రాజేశ్వర్, కృష్ణమూర్తి, సురేందర్, గట్టడి రాజేశ్, కౌన్సిలర్ బారాడ్ రమేశ్, ప్రసాద్, హనుమంతు, నాయకులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు బీజేపీ వెన్నుపోటు పొడుస్తోంది



బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు

తెయూ(డిచ్‌పల్లి): బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి ప్రధాని కాబోతున్నారని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ, అదే బీసీలను వెన్నుపోటు పొడుస్తోందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్‌లక్ష్మీనారాయణ విమర్శించారు. ఈమేరకు సోమవారం ఆయన, తెయూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో క్యాంపస్‌లోని సెంట్రల్ లైబ్రరీ వద్ద బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అని నినాదం కేవలం మాటలకే పరిమితం చేస్తున్నారని విమర్శించారు. దేశ అభివృద్ధికి జరిగే పరిశోధనలో బీసీలను భాగస్వాములను చేయాలన్నారు. నాయకులు శ్రీకాంత్, సెక్రటరీ నరేష్, అభిషేక్, గణేష్, రాజేష్, సూర్య పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,700	వెండి (కిలో)	74,000
22 క్యారెట్స్	54,945	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	35	60	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	15	30
బీర్నీసుకాయ	70	90	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	30	60
వంకాయ	50	70	బీట్‌రూట్	25	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	30	50
పుదీనా	60	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	35	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	స్కంద(తెలుగు)-10.30,1.30,7.30 10.30 ; జవాన్(తెలుగు)-4.40
స్క్రీన్-2	పెదకాపు-1(తెలుగు)-10.30,7.20
	చంద్రముఖి-2 (తెలుగు) - 1.25
	ఫుక్రే-3 (హిందీ) - 4.30
	పెదకాపు-1 - 10.20
స్క్రీన్-3	చంద్రముఖి-2 (తెలుగు) - 10.40, 4.40, 7.40, 10.45 ; పెదకాపు(తెలుగు)-1.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	చంద్రముఖి-2 (తెలుగు) - 11.40, 6.25 జవాన్(హిందీ)- 3.00 9.45
స్క్రీన్-2	పెదకాపు-1 (తెలుగు) - 12.30, 7.10 స్కంద (తెలుగు) - 3.40, 10.20
స్క్రీన్-3	ది వాకేన్ వార్ (హిందీ) - 11.45,6.20 ,9.45 ; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి (తెలుగు)- 3.10
స్క్రీన్-4	ఫుక్రే- 3 (హిందీ) - 12.15, 3.30, 6.45 మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)- 3.10
దేవి	పెదకాపు-1 (తెలుగు)
నటరాజ్	ఫుక్రే - 3 (హిందీ)
లలితామహల్	చంద్రముఖి-2 (తెలుగు)
విజయ్	స్కంద (తెలుగు)

సంక్షిప్తం

గొర్రెల యూనిట్ల పంపిణీ

జక్రాన్‌పల్లి: మండల కేంద్రానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను ఎంపీపీ కుంచాల విమల రాజు సోమవారం పంపిణీ చేశారు. సర్పంచ్ జక్కం చంద్రకళా బాల్‌కిషన్, మండల కో ఆప్షన్ సభ్యుడు అక్బర్‌ఖాన్ ల్గొన్నారు.

దేవిగడ్ పూజారికి అవార్డు..

ఇందల్వాయి: మండలంలోని దేవిగడ్ దేవితండా సేవాలాల్ ఆలయ పూజారి శివారామ్ మహరాజ్ ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. గ్లోబల్ ఎక్స్‌లెన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన సోషల్ వర్కర్స్‌ని సత్కరించే ఓ సాంస్కృతిక కార్యక్రమంలో ఆయనకు అవార్డు ప్రదానం చేశారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

నిజామాబాద్‌నాగారం: గాంధీజయంతిని పురస్కరించుకొని నగరంలోని స్నేహసొసైటీలో చదువుకుంటున్న మానసిక, శారీరక వికలాంగ విద్యార్థులకు యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, బ్యాంక్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు వేయాలని వినతి



నిజామాబాద్‌నాగారం: నగరంలోని గాయత్రినగర్‌లో సీసీ రోడ్డు నిర్మించాలని సోమవారం కార్పొరేటర్ ఇప్పకాయల సుమిత్రకిశోర్‌లకు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ప్రభాకర్, గంగాధర్, నాగరాజు, రాధిక, సత్యనారాయణ, పవన్‌కుమార్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

ఘనంగా జెడ్పీ చైర్మన్ జన్మదిన వేడుకలు

నిజామాబాద్‌నాగారం: జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు జన్మదిన వేడుకలను నగరంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ హాల్‌లో ఉద్యోగులు, జెడ్పీటీసీల సమక్షంలో జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు కేక్‌కట్‌చేశారు. జెడ్పీ ఆవరణలో మొక్కనాటారు. ఎంపీపీ బానోత్ అనూష, నాయకులు రమణరావు, రాజేశ్వర్, శంకర్, సీఈవో గోవింద్‌నాయక్, పాల్గొన్నారు.

నియామకం

నిజామాబాద్‌నాగారం: బహుజన్ సమాజ్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శిగా గైని శోభన్ నియమితులయ్యారు. సోమవారం అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జి సీరడి లక్ష్మన్ ఆదేశాల మేరకు ఆయనకు నియామకపత్రం అందజేశారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్ సిటీ: నగరంలో ఇటీవల గుర్తుతెలియని ఓ వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో సోమవారం శవానికి నగరంలోని దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ స్మశాన వాటికలో అంత్యక్రియలను ఇందూరు యువత స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ పోలీసుల అనుమతితో వారు అంత్యక్రియలు నిర్వహించారు.